క్లుప్తంగా

ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి



చెక్కు అందజేస్తున్న అవినాశ్‌రెడ్డి

షాబాద్‌: ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో చాకలిగూడ గ్రామానికి చెందిన మల్లయ్యకు రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం బాధ్యతగా తీసుకుంటామని చెప్పారు. తెల్ల రేషన్‌ కార్డు, ఫుడ్‌ సెక్యూరిటీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి చేకూరుతుదని, ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు రుణపడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ శ్రీనివాస్‌గౌడ్‌, నాయకులు ఎండీ ఇనాయత్‌, రాంచంద్రారెడ్డి, మల్లేష్‌, రాందేవ్‌యాదవ్‌ తదితరులున్నారు.

టెస్టు పేపర్లు పంపిణీ



నోట్‌ పుస్తకాలు అందజేస్తున్న శ్రీను

కేశంపేట: మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు గురువారం టెస్టు పేపర్లను కుమ్మరి శ్రీను అందజేశారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించాలనే ఉద్దేశంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టెస్టు పేపర్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, వినయ్‌కుమార్‌, వెంకటేశ్వర్‌రావు, జర్పయ్య, కుమారి, అనిల్‌ పాల్గొన్నారు.

డ్యాన్స్‌ పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

కొత్తూరు: పట్టణంలోని మాంటిస్సోరీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కావ్యశ్రీ, ప్రతిమపాల్‌లు రాష్ట్రస్థాయి డ్యాన్స్‌ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఈ నెల 5న నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న కావ్యశ్రీ జూనియర్‌ విభాగంలో గోల్డ్‌మెడల్‌, ప్రతిమపాల్‌ సిల్వర్‌మెడల్‌ సాధించారు. ఇందులో భాగంగా వారిని పాఠశాల నిర్వాహకులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సుదర్శన్‌గౌడ్‌, ప్రిన్సిపాల్‌ డైసన్‌, తెలంగాణ డ్యాన్స్‌ స్పోర్ట్స్‌ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

కేశంపేట: మండల పరిధిలోని పాటిగడ్డ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణాలను చేపట్టారు. గురువారం ఎంపీపీ రవీందర్‌ యాదవ్‌ పాల్గొని రోడ్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌ మిటీలమ్మ, స్త్రీశిశుసంక్షేమశాఖ స్టాండింగ్‌ కమిటీ జిల్లా చైర్‌పర్సన్‌ తాండ్ర విశాల, తలసాని వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య, పర్వాత్‌రెడ్డి, జమాల్‌ఖాన్‌ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు 'ప్రశంసా'



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్‌: మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ ప్రశంసా పత్రాలు అందజేశారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్‌ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపల్‌ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి , పారిశుద్ధ్య కార్యక్రమాల్లో సిబ్బంది తమవంతు సహాయ సహకారాలను అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అభినందించారు. మున్సిపల్‌ సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకొని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో మహ్మద్‌హీద్‌, సాయిబాబు, రాజశేఖర్‌, మల్లేష్‌ ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ నరేందర్‌, వైస్‌చైర్మన్‌ ఎంఎస్‌నటరాజ్‌, కమిషనర్‌ వెంకన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తిరంగ మురవంగా..



చేవెళ్ల: జెండాను ఎగుర వేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నేతలు

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం చేవెళ్ల, షాద్‌నగర్‌ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.. అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జెండా ఎగరవేశారు. ఈ పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకుని, వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఉత్తమ సేవలకు గానూ పలువురికి ప్రశంసా పత్రాలు అందజేశారు.



షాద్‌నగర్‌రూరల్‌: జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌



కొత్తూరు: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి



నందిగామ: తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మార్వో రహ్మాన్‌ ఖాన్‌



కొత్తూరు: మున్సిపల్‌ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్‌, కమిషనర్‌, తదితరులు



శంకర్‌పల్లి: మున్సిపల్‌ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్‌పర్సన్‌ విజయలక్ష్మి



నందిగామ: స్వీపర్లకు నగదును అందజేస్తున్న ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షురాలు లత



మొయినాబాద్‌: తహసీల్దార్‌ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు



షాబాద్‌: మండల పరిషత్తు కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీఓ అనురాధ



కేశంపేట: తహసీల్దార్‌ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్‌ అజీంఅలీ

వంతెన నిర్మాణ పనుల పరిశీలన

శంకర్‌పల్లి: చిన్నమంగళారం–గోపులారం గ్రామాల మధ్య మూసీవాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగిందని పంచాయతీ రాజ్‌ డిప్యూటీ డీఈఈ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం శంకర్‌పల్లి మండలంలోని గోపులారం గ్రామ శివారుల్లో చిన్నమంగళారానికి వెళ్లేందుకు మూసీపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఇరుగ్రామాల సర్పంచ్‌లు, గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. వంతెన యొక్క చిత్రాన్ని గ్రామస్తులకు చూయించి, వంతెన నిర్మాణం జరిగే విధానాన్ని వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గోపులారం గ్రామం నుంచి మొయినాబాద్‌ మండలం చిన్న మంగళారం గ్రామాల మధ్య మూసీవాగుపై వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం రూ. 5.25కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. వచ్చే ఆరు నెలల్లో వంతెన నిర్మాణం పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామన్నారు. ఇందుకు ఇరు గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల పంచాయతీరాజ్‌ ఏఈ ప్రశాంత్‌రెడ్డి, గోపులారం సర్పంచ్‌ పాడవు శ్రీనివాస్‌, గ్రామస్తులు పాల్గొన్నారు.



వంతెన నిర్మాణం పనులు పరిశీలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

పేదలకు కార్పొరేట్‌ వైద్యం అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌

షాద్‌నగర్‌రూరల్‌: నిరుపేదలకు కార్పొరేట్‌ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ పేర్కొన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్‌ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆస్పత్రి వద్ద ట్రామాకేర్‌ సెంటర్‌, డయాలసిస్‌ కేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ భూమిపూజ చేసి నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై అనేక మంది ప్రమాదాల బారిన పడి సకాలంలో వైద్య సేవలు అందకపోవడంతో హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తుందని, మార్గమధ్యలోనే ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే చికిత్స అందించే విధంగా పట్టణ సమీపంలో నూతనంగా ట్రామాకేర్‌ సెంటర్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం రూ.3కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. అలాగే, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పేదలకు ప్రతిరోజు డయాలసిస్‌ చేసుకునే స్తోమతలేక మృత్యువాత పడుతున్నారని చెప్పారు. త్వరలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీష్మకిష్టయ్య, సర్పంచ్‌ భాష్య మాధవిరామకృష్ణ, మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్‌ కవిత నారాయణయాదవ్‌, ఎంపీపీ ఖాజాఇద్రీస్‌అహ్మద్‌, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్‌ చైర్మన్‌ నరేందర్‌, వైస్‌ చైర్మన్‌ ఎంఎస్‌.నటరాజ్‌ పాల్గొన్నారు.



ట్రామాకేర్‌ సెంటర్‌ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌, తదితరులు

నందిగామ: మండల కేంద్రం నందిగామ సాయినాథుడి నామస్మరణతో మార్మోగింది. క్రి.శే.తాండ్ర శ్యాంసుందర్‌ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు రామకృష్ణరెడ్డి, గోపాల్‌రెడ్డిలు సొంత ఖర్చులతో సాయిబాబా ఆలయం నిర్మించి గత వారం రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యాగ మండప పూజలు, మూల మంత్రహోమం, యంత్రన్యాసము, గర్తన్యాసం, యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి ధుని తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌, జెడ్పీవైస్‌ చైర్మన్‌ గణేష్‌, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్‌, మాజీ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ నారాయణరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ మంజుల, మాజీ జెడ్పీవైస్‌ చైర్మన్‌ నవీన్‌ రెడ్డి, ఎంపీపీ ప్రియాంక, కొత్తూరు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్‌ గౌడ్‌, తహసీల్దార్‌ రహ్మాన్‌ ఖాన్‌, ఎంపీడీఓ బాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు నర్సింహ్మ యాదవ్‌, బీఆర్‌ఎస్‌ మండల పార్టీ అధ్యక్షుడు పద్మారెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్‌ రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువతతోనే అభివృద్ధి

రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు శోభ

మొయినాబాద్‌రూరల్‌: యువత అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకున్నప్పుడే గ్రామాలు ఆదర్శంగా నిలుస్తాయని కేతిరెడ్డిపల్లి సర్పంచ్‌, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మహిళా అధ్యక్షురాలు దారెడ్డి శోభ అన్నారు. మొయినాబాద్‌ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలో పలు యువజన సంఘాలు, గ్రామ పంచాయతీ, పాఠశాల, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆమె జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేతిరెడ్డిపల్లి గ్రామంలో వివిధ యువజన సంఘాలు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామాలు యువతతోనే అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్‌ మార్కెట్‌ కమిటీ మాజీ వైస్‌ చైర్మన్‌ దారెడ్డి వెంకట్‌రెడ్డి, వివిధ యువజన సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో అక్షరాభ్యాసం

మొయినాబాద్‌: మండల పరిధిలోని పెద్దమంగళారంలో ఉన్న రోటరీ భాగ్యనగర్‌ సరస్వతి శిశుమందిర్‌ పాఠశాలలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సరస్వతీ దేవికి పూజలు చేసిన అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. యూనియన్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా మేనేజర్‌ బోయిన్‌పల్లి జ్యోతి తమ అబ్బాయికి అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్‌ అధ్యక్షుడు రామకృష్ణ, సభ్యులు సతీష్‌రెడ్డి, జీఎస్‌ రెడ్డి, ప్రిన్సిపాల్‌ మమతారెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శిశుమందిర్‌ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

ఆయుష్మాన్‌ భారత్‌తో లబ్ధి



కేవైసీ నమోదును ప్రారంభిస్తున్న సర్పంచ్‌

సర్పంచ్‌ పుష్పమ్మ

షాబాద్‌: అర్హులైన ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్‌ భారత్‌ను నమోదు చేసుకోవాలని చర్లగూడ గ్రామ సర్పంచ్‌ కొకుంట్ల పుష్పమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని చర్లగూడ గ్రామంలో కేవైసీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెల్లరేషన్‌ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్‌ భారత్‌ నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకు అర్హులైనవారందరూ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఆయుష్మాన్‌ భారత్‌ ద్వారా రూ. 5లక్షల వరకు వైద్య సదుపాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, నాయకులు రాజేందర్‌ రెడ్డి, సీఎస్‌సీ ఆపరేటర్స్‌ అశ్విని, నవ్య, గ్రామస్తులు తదితరులున్నారు.

ఘనంగా వసంత పంచమి



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయినులు

షాద్‌నగర్‌రూరల్‌: పట్టణంలోని భాగ్యనగర్‌కాలనీలో గల క్రిష్ణవేణి పాఠశాలలో ప్రిన్సిపాల్‌ రఫత్‌సుల్తానా ఆధ్వర్యంలో గురువారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని గురువులు సమక్షంలో వేదబ్రాహ్మణుల ఆధ్వర్యంలో మంత్రోచ్చరణల మధ్య చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులు భవిష్యత్‌లో మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును దుర్వినియోగం చేయొద్దు

- మాజీ ఐఏఎస్‌ జయప్రకాష్‌నారాయణ్‌
- ఎన్టీఆర్‌ కుటీరంలో ఘనంగా జెండా పండుగ

మొయినాబాద్‌రూరల్‌: ఓటు హక్కు మన అందరి ధర్మకర్తవ్యం అని ఓటును దుర్వినియోగం చేయొద్దని మాజీ ఐఏఎస్‌ అధికారి డాక్టర్‌ సూచించారు. ప్రజలకు సుపరిపాలన అందించే నాయకులను ఎన్నుకునేందుకు ఓటు హక్కును ఉపయోగించాలని సూచించారు. జెండా పండుగ సందర్భంగా మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌ సమీపంలో గల గండిపేట కుటీరంలోని ఎన్టీఆర్‌ విద్యాసంస్థల్లో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐఏఎస్‌ అధికారి డాక్టర్‌ జయప్రకాష్‌నారాయణ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఓటు హక్కు మన బాధ్యత అని గుర్తు చేశారు. ఓటును ఎవరు డబ్బుకు అమ్ముకోరాదని తెలిపారు. ఇంటర్‌, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు విద్య పట్ల అవగాహన కలిగి ఉన్నప్పటికీ మన సుపరిపాలన కోసం మంచి నాయకుడిని ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్‌ ట్రస్ట్‌ డీన్‌ డాక్టర్‌ రామారావు, డైరెక్టర్‌ ఎన్‌.ఎస్‌.ప్రసాద్‌, ప్రిన్సిపాల్‌, వైస్‌ ప్రిన్సిపాల్‌, ఏవో, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న జయప్రకాష్‌నారాయణ్‌

ఘనంగా వీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

మొయినాబాద్‌రూరల్‌: వేదపండితులు, పూజారులు వేదమంత్రోచ్చరణల మధ్య వీరభద్రస్వామి, భద్రకాళి మాత విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని కనకమామిడి సమీపంలో నిర్మించిన వీరభద్రస్వామి దేవాలయంలో వీరభద్రస్వామి, భద్రకాళి మాతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అన్నదాన ప్రభువులుగా శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డిలు నిలిచి వారం రోజుల పాటు అన్నదానం చేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ గూడురు లక్ష్మీశ్రీనివాస్‌, ప్రభాకర్‌రెడ్డి, కేశంపల్లి గోవింద్‌రెడ్డి, అనంతరెడ్డిలతో పాటు కోట్ల బల్వంత్‌రెడ్డి, సత్తిరెడ్డి, యాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌ మర్రి రామిరెడ్డి, వెంకట్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్న వేదపండితులు

రోగులకు పండ్ల పంపిణీ

షాద్‌నగర్‌: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు, రోగులకు న్యూ హెల్ప్‌లైన్‌ ఫౌండేషన్‌ వ్యవస్థాపకులు అష్రాఫ్‌ ఆధ్వర్యంలో గురువారం పండ్లు పంపిణీ చేశారు. ప్రతి గురువారం రోగులకు పండ్లు పంపిణీ చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యూ హెల్ప్‌లైన్‌ ఫౌండేషన్‌ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖాజీసయ్యద్‌ ముక్తదీర్‌అలీ, మొయిజోద్దీన్‌, డాక్టర్‌ తాజోద్దీన్‌, భుజంగరెడ్డి, అన్వర్‌, సయ్యద్‌లాయక్‌అలీ, ఆసీఫ్‌, అస్లాం, అరుణ్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల సహకారం

చేవెళ్ల: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతలు అండగా నిలిచారు. గురువారం గణతంత్ర దినోత్సవంలో భాగంగా మండలంలోని ముడిమ్యాల, రావులపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్‌ గోనె ప్రతాప్‌రెడ్డి స్పోర్ట్స్‌ యూనిఫాం, ఎంపీటీసీ సూర్యాపేట స్వరూప లక్ష్మయ్యలు విద్యార్థులకు స్టీల్‌ ప్లేట్స్‌, గ్లాసులను అందజేశారు. అలాగే, చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అత్తెల్లి మధుసుదన్‌రెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డిలు అందజేశారు. రావులపల్లి పాఠశాలలో విద్యార్థులకు పీఏసీఎస్‌ డైరెక్టర్‌ కేసారం నరేందర్‌ యూనిఫాం అందజేశారు. తెలంగాణ ఆదర్శపాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవ్‌రావు పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్‌ శైలజ, జెడ్పీటీసీ మాలతి, ప్రిన్సిపాల్‌ టీనావతి, నాయకులు సమత, జైపాల్‌రెడ్డి, ఇస్మాయిల్‌, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న నరేందర్‌, ఉపాధ్యాయులు